# జాషువా



రచన

డా॥ వై. కృష్ణ కుమారి
హైదరాబాద్, ఆం.ప్ర.

# జాషువ

రచన

**డా॥ వై. కృష్ణ కుమారి**

హైదరాబాద్, ఆం.ప్ర.

**జాషువ**

- శ్రీమతి వై. కృష్ణకుమారి

ప్రథమ ముద్రణ : 2011 జనవరి

ప్రతులు : 1000

ప్రాప్తిస్థానం :
**శ్రీమతి కృష్ణకుమారి**
హైదరాబాద్ -
ఫోన్ :

ముద్రణ :
**కర్షక్ ఆర్ట్ ప్రింటర్స్**
40 - ఎపిహెచ్‌బి, విద్యానగర్
హైదరాబాద్ - 500 044
ఆంధ్రప్రదేశ్

# నా మాట

జాషువ గురించి అడపాదడపా చదవటమే తప్ప పూర్తిగా అర్థం చేసుకోవాలన్న దృష్టితో ఎన్నడూ చదవలేదు. పోయిన అక్టోబరు నెలలో తెలుగు విశ్వవిద్యాలయం వారు జాషువా మీద ఏర్పాటు చేసిన జాతీయ సదస్సులో పత్ర సమర్పణ చేశాను. ఆ సందర్భంలో జాషువా కవితా సంపుటాలన్నీ చదివే అవకాశం లభించింది. ఒక్కొక్క కవిత చదువుతున్న కొద్దీ జాషువా వ్యక్తిత్వం, కవిత్వము అర్థమై ఇన్నాళ్లూ చదవనందుకు బాధపడినా, ఇప్పుడైనా ఆ పని దిగ్విజయంగా చేయగలిగినందుకు చాలా ఆనందించాను. జాషువా రచనలలో ముఖ్యంగా 'ఖండ కావ్యాలు' వారి సునిశిత పరిశీలనకు, ధైర్యానికి, నిజాయితీకి, నిర్మోహమాటత్వానికి చక్కని తార్కాణాలు. ఖండకావ్యాలు చదువుతున్నప్పుడు నాకు కల్గిన కొన్ని అభిప్రాయాలను వ్యాసాలుగా రాసుకున్నాను. ఒకటి రెండు సార్లు చదివి తర్వాత నాకు కలిగిన అభిప్రాయాలు ఇవి. అయితే ఇవి సమగ్రంగా ఉన్నాయని నేను భావించటం లేదు. అదీ గాక ఇందులోని వ్యాసాలు కేవలం ఖండకావ్యాలు చదివిన తర్వాత రాసుకున్నవే. జాషువా మిగిలిన సంపుటాలు ఇందులో స్పృశించ బడలేదు. ఖండకావ్యాలు చదివిన తర్వాత రాసుకున్నవే. జాషువా మిగిలిన సంపుటాలు ఇందులో స్పృశించబడలేదు. ఖండకావ్యాలలో కూడా కొన్ని కవితలను ఇందులో చర్చించలేదు. చదువుతున్న కొద్దీ జాషువా కవితలోని గాఢత, చిక్కదనం, అపూర్వత పరిధి పెరుగుతూ పోయింది. ఇదొక సమగ్రమైన పరిశోధనాంశం. కాబట్టి కేవలం ఖండ కావ్యాల వరకే నా వ్యాసాలను కుదించుకొని, అందులో కూడా నన్ను బాగా కదిలించిన కొన్ని అంశాలను ఏరుకొని వ్యాసాలు రచించాను. నేను ఎంతవరకు ఈ కవితలకు న్యాయం చేకూర్చానో కాలమే దీనికి సమాధానం చెప్పాలి. పాఠకులు నా ఈ చిన్ని ప్రయత్నాన్ని మన్నిస్తారని ఆశిస్తున్నాను.

భాగ్యనగర్ **శ్రీమతి వై. కృష్ణకుమారి**

03-1-2010

# జాషువా - జంతుప్రేమ

కేవలం జంతువులను కావ్య వస్తువుగా చేసుకొని బహుశః ఏ కవి కూడా రచన చేసి ఉండక పోవచ్చును. కథాగమనంలో సందర్భవశాత్తూ జంతువుల గురించిన వర్ణన ఒక్కొక్కసారి ప్రాచీన సాహిత్యంలో కన్పిస్తుంది. ఉదాహరణకు గో–వ్యాఘ్ర సంవాదం. అయితే ఇందుకు పంచతంత్రం ఒక మినహాయింపు. నిజానికి పంచతంత్ర రచనకు నేపథ్యం వేరు. కాబట్టి పంచతంత్రాన్ని మినహాయిస్తే ప్రాచీన సాహిత్యంలో జంతువుల మీద కావ్యాలు కన్పించవు. ఆధునిక కాలంలో వచ్చిన అనేక ప్రక్రియలలో కూడా ఈ భావన దాదాపుగా కన్పించదు. పశుపక్ష్యాదులను కావ్యవస్తువులుగా తీసుకొని ఖండకావ్యాలు రచించటం జాషువాలో ప్రత్యేకంగా కన్పించే ఒక విలక్షణత. వీరు రచించిన “గిజిగాడు, సాలీడు, గోవు, తేనెపట్టు, నెమలినెలత, తుమ్మెద పెళ్ళికొడుకు, కోతి” వంటి చిన్ని చిన్ని కవితా ఖండికలో ఆయా జంతువుల మీద జాషువాకు గల భావాలు, అభిప్రయాలు మనలని ఆలోచింపచేస్తాయి. ఒక్కొక్కసారి ఆయా జంతువులకు మానవీయ గుణాలను ఆపాదించి జనాంతికంగా, తనలో తాను చెప్పుకుంటున్నట్లుగా అన్పిస్తాయి ఈ కవితలలోని కొన్ని పంక్తులు. కొన్నిసార్లు ఆయా జంతువుల విలక్షణమైన గుణాలను పఠితలకు చెబుతున్నట్లు అన్పిస్తుంది. ఈ కవితా ఖండికలలోని కొన్ని విశేషాలను చూద్దాం.

తుమ్మెద పెళ్ళికొడుకు అన్న కవితా ఖండికలోని ఏడు పద్యాలున్నాయి. సర్వసాధారణంగా తుమ్మెదను గండు తుమ్మెద అని గాని, తుమ్మెద రాజు అని గాని సంబోధించడం వింటాము గాని తుమ్మెదను ఒక పెళ్ళికొడుకుగా ఊహించడంలో కొత్తదనం కన్పిస్తోంది. కొత్తగా పెళ్ళి అయిన ఒక యువకుని మనస్సులో పెట్టుకొని బహుశః తుమ్మెదను సంభోదిస్తూ ఈ ఖండికను రాసాదన్పిస్తుంది. చూదండి –

**“తమ్ముల చుట్ట మస్తగిరి దాఁగె? మృగాంకుడు తూర్పుకొండనె**
**త్తమ్ములకెక్కి చక్కని సుధారసభక్తిఁజకోర బంధు బృం**

**దమ్ముల కిచ్చె, నింతవరదాక గృహమ్ముఁ దలంపవేల? నీ**
**తుమ్మెద పెండ్లి కూతుల నెదుర్కొన రాఁగదవోయి షట్పదా!"**
**(తుమ్మెద పెండ్లికొడుకు)**

ఈ పద్యంలో – కొత్తగా పెళ్ళి అయిన వ్యక్తి పూర్వం లాగానే అటు ఇటు తిరుగుతూ ఇంటి దగ్గర నూతన వధువు ఎదురు చూస్తున్న సంగతి మర్చిపోయి కాలక్షేపం చేస్తుంటే అది పద్ధతి కాదని కవి హెచ్చరించినట్లు కన్పిస్తుంది. పద్యం చివరన గల 'షట్పదా' అని వేయడం సాభిప్రాయంగా ఉంది. దీని తర్వాత ఉన్న పద్యంలో అవసరాన్ని మించి మధువు త్రాగే తుమ్మెదని హెచ్చరిస్తున్నాడు కవి. ఇందులో ఒక సామాజిక న్యాయం గోచరిస్తున్నది. పద్యం చివరలో 'తమ్మి చెఱ కర్పక పోదు' అన్న వాక్యం విచక్షణ రహితంగా ప్రవర్తించే యువకులకు పరోక్ష సందేశం ఇచ్చినట్లుంది. ఈ భావాన్ని పొడిగిస్తున్నట్లు "కాకుడు కూసినంతన" అన్న పద్యం అతిగా ప్రవర్తిస్తే మొదటికే మోసం వస్తుందన్న విషయాన్ని ధ్వనింపచేస్తున్నది. అన్నింటిని మించి చివరి పద్యం చురుక్కుమని వాత పెట్టినట్లు ఉంది. చూడండి –

**"బంగరు పూవుటిండ్ల తలవాకిలిఁదొక్కని బిచ్చగాని ని**
**న్నుం, గని నవ్వుచుండు సుమనోవిచయం; బిది యేటి వింత! నీ**
**యంగన కంఠ మందలరదా యలనాటి సువర్ణసూత్ర? మో**
**భృంగకుమారకా! కుదువఁబెట్టవుగా? మధు మద్యపాయివై"**
**(తుమ్మెద పెండ్లికొడుకు)**

లోకంలో దుర్వ్యసనాలకు లోనైన వారు చేస్తున్న పనినే తుమ్మెదపరంగా ఈ పద్యంలో కవి చెప్పాడు. కావ్యం ఏదైనా అది ముఖ్యంగా ఉపదేశాత్మకంగా ఉండాలన్నది ప్రాచీన ఆలంకారికులు, లక్షణకారులు చెప్పిన మాట. దీనిని సంపూర్ణంగా ఈ ఖండిక ద్వారా జాషువా నిర్వహించారు.

నెమలినెలత అన్న ఖండిక కేవలం 5 పద్యాలతో ముగిసింది. సాధారణంగా మగ నెమలికి పింఛం ఉంటుంది కాని ఆడ నెమలికి ఉండదు. ప్రకృతి సహజమైన ఈ విషయాన్ని అతి చమత్కారంగా కవిత్వీకరించాడు కవి.

**“భర్త హొంబట్టు జిలుగు టంబరము దాల్చి**
**విపిన వీథులలోనఁ దాండవించుచుండఁ**
**జేరువను నిల్చి మాసిన చీరఁగట్టి**
**మురిసికొను పతివ్రతవు సుందరులలోన”        (నెమలి నెలత)**

అందుకే అతి సుందరుడైన తన భర్తను చూస్తూ నెమలి నెలత తనని తాను మరచిపోయి నిలిచిపోయి ఉంటుందంట. దానినే **“ఱెప్పల నానందము నిండ నర్తిత నిజ ప్రాణేశ్వరుంజూచు నెమ్మిలరాణీ!”** అంటూ… **“పారవశ్యంబునన్ గన్నులు మోర్తువు నిచ్చట న్నెమిలి బావా!”** అంటూ సంబోధించారు. వేయిగన్నులు గలవాడు మహేంద్రుడు ఒక్కడే గాని, ఆ వేయి కన్నులు నెమలి పింఛంలో కూడా ఉన్నప్పుడు నెమలి కూడా మహేంద్రుని వంటిదే అంటూ, అటువంటి భర్త కల్గి యుండగా నెమలి బావ కేమి తక్కువ అని పొగిడారు జాషువా.

కేవలం 5 పద్యాలలో సాలీడు నేత నైపుణ్యాన్ని వీనుల విందుగా వర్ణించారు జాషువా. అతి సుకుమారంగా ఉండే దారాలను నేయగల శక్తి సాలీడుకు ఎవరిచ్చారో అని అబ్బురపడతాడు కవి ఇందులో. ఒక వేళ ఢక్కామల్లు నేతగాళ్ళు సాలీడుకు ఉపాధ్యాయులు కాదు కదా! అని జనాంతికంగా అనుకుంటారు.

**“ఢక్కామల్లు పసందు నేత పని వాండ్రా నీయుపాధ్యాయు? లి**
**ప్డొక్కండున్ గనరాడు దాఁగుకొని నారో నీదు గర్భంబున?**
**దిక్కాలంబున నిన్ను మించు పనివాడే లేఁడు, దుర్వృత్తికిన్**
**దిక్కై, నీ యసమాన కౌశలము వ్యర్థీభూతమై పోయెడిన్”  (సాలీడు)**

అయితే తన ఆహారార్థం తన గూటినే ఎరగా చేసే సాలీడు మోసపుబుద్ధిని వెంటనే విమర్శిస్తాడు కవి.

**"పురువుంగుంపును మోసపుచ్చుటకు cగాబోల్దాంగ మగ్గాలపై**
**మురిపెంపుంబనియుల్లిపట్టు వలిపంబుల్ నేసి, నీ మందిరాం**
**తర దేశంబున నారcగట్టి యొక పొంతం బాంచిన వోరి ట**
**క్కరిc సాలీcడవు గావు, దొంగవని వక్కాణింపవే లోకముల్" (సాలీడు)**

అంతేగాదు; సాలీడు నెత్తురు ద్రావు నేతపని గాడని నిందిస్తాడు కూడా. సాలీడు, నెమలి నెలత, గిజిగాడు అన్న ఖండికలలోని నవ్యత జాషువా సూక్ష్మ పరిశీలనకు ఉదాహరణంగా చెప్పవచ్చును. రవి కాంచనిచో కవి గాంచును అన్న నానుడిని నిజం చేసిన ఖండికలు.

భారతదేశంలో అత్యంత పవిత్రంగా భావించే గోమాత మీద జాషువా రచించిన కవితా ఖండిక 'గోవు'. దాదాపు 19 పద ్యాలలో కూడిన ఈ ఖండికలో గోవును పరమ పుణ్యశీలియైన స్త్రీతో పోల్చటం జరిగింది. 'స్వచ్ఛమైన వెన్నతో విరచింపంబడెనేమొ నీ మనసు దేవి" అంటూ ఆవు ముత్తైదువా! అని సంబోధిస్తారు జాషువా. ఇది చాలా విలక్షణమైన సంబోధన. అడవిలో తిరిగే పెద్ద పులులు కూడా నీ వెచ్చటి రక్తాన్ని ఆశిస్తాయి గాని నీ నవనీతాన్ని చూడవు అదేం విచిత్రమో అని ఆశ్చర్యపోతాడు. అయితే అది పెద్ద పులి కాబట్టి దానికి నీ పట్ల సరైన అవగాహన లేదు గాని మనుష్య రూప వ్యాఘ్రూలకి నీ గురించిన పూర్తి అవగాహన ఉండి కూడా, నీవిచ్చే సర్వస్వాన్ని హాయిగా అనుభవిస్తూ, నీవు వార్ధక్య దశకు చేరుకోగానే కృపారహితంగా హతమారుస్తారని...

**"అడవింబెబ్బులి నీ తనూరుధిర మహారించునే కాని, మీ**
**గడయు న్నీ నవనీతమున్ గూడున నాకాంక్షింపదెన్నడు; నీ**

**విడు సర్వస్వము నారగించుచు కృపాహీనమ్ములై వార్ధకం**
**బడరందూలు నినున్ వధించెడు మనుష్య వ్యాఘ్రముల్ క్రూరముల్"**
**(గోవు)**

అని మనుష్యులలోని స్వార్థపరత్వాన్ని, క్రూరత్వాన్ని ఎత్తి చూపాడు. ఆవుకు సంబంధించిన పాలు, పంచితం, పేడ మొదలగు వాటి గురించి చెబుతూ వీటన్నింటిని మనుష్యుని నిస్సంకోచంగా ఉపయోగించుకుంటారు గాని చివరి దశలో ఆవును పట్టించుకోరని ఆవేదన చెందాడు.

**"వెలగల యట్టి నీ రుధిర బిందువులెన్ని వ్యయించి పాలుగా**
**జిలికెదవో కదా? మొదవు చేడియ నీ బలమెల్ల యిమ్మను**
**ష్యులకిడి, వృద్ధురాలవయి స్రుక్కిన నీకు గటారిపోటులా**
**ఫలితము? భారతీయుని కృపాపరతంత్రత గొడ్డువోయెనే?" (గోవు)**

గోమాతల పట్ల జాషువాకు గల ఆర్ద్రత ఈ పద్యంలోని ప్రతి అక్షరం చెబుతుంది. ఇదొక్కటే కాదు, 'ఆత్మవత్సర్వభూతాని' అని చెప్పే మనుష్యులు ఆ సూక్తి అంతరార్థాన్ని, పరమార్థాన్ని గ్రహించలేదెందుకని అని ఆశ్చర్యబోతారు. ఆవు సహనశీలను ప్రస్తుతిస్తూ..

**"తిట్టిన దిట్టవు; కొట్టిన**
**గొట్టవు; యజమాని మాటకుందిరుగ వహో**
**గుట్టుగల సతుల పాపట**
**బొట్టువు! నీ సహన గుణమపూర్వంబు గవీ!" (గోవు)**

**"ఇచ్చెదవు గాని క్రమ్మర**
**బుచ్చుకొనవు ప్రతిఫలంబు పుడిసెడు నీరున్**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1984**

* * *